# NEWS COVERAGE 2018-19

# TARA GOVERNEMENT COLLEGE (A), SANGAREDDY

# NATIONAL SEVICE SCHEME

# ACTOVITIES 2018-19

## పర్యావరణ పరిరక్షణకు పాదయాత్ర



పాదయాత్రను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ నిఖిలారెడ్డి

సంగారెడ్డి టౌన్ : పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ పీజీ విద్యార్థి జ్ఞానేశ్వర్ పాఠశాల విద్యార్థులతో పాదయాత్ర చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ పాదయాత్రను కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ నిఖిలారెడ్డి ప్రారంభించారు. అక్కడి నుంచి పాదయాత్ర పట్టణంలోని ఐబీకి చేరుకుంది. ఐబీలో పాదయాత్ర చేపట్టిన జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రజలు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వాతావరణ కాలుష్యం కాకుండా ప్లాస్టిక్‌ను వాడవద్దన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి తాను పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాదయాత్రలు చేపట్టానని, ఇప్పటి వరకు 800 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టానన్నారు. పాదయాత్రలో 6 నుంచి 10తరగతుల విద్యార్థులు నరేష్, కృష్ణ, పండరి, సిద్ధలింగేశ్వర్, కిరణ్, సాయికుమార్, దశరత్, సతీశ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Wed, 06 June 2018
https://epaper.ntnews.com/c/35157333

**Environment Day on 05-06-2018**

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించాలి



విద్యార్థులకు స్వచ్ఛభారత్ ప్రాముఖ్యతను వివరిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి

సంగారెడ్డి చౌరస్తా : ప్రతి విద్యార్థి, అధ్యాపకులు స్వచ్ఛతను పాటించాలని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జి పిలుపునిచ్చారు. శనివారం తారా కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. స్వచ్ఛభారత్ నిర్వహించేందుకు కళాశాల విద్యార్థులు దండులా కదిలారు. కళాశాలలోని ఆయా విభాగాలు పరిసర ప్రాంతాలని శుభ్రం చేశారు. ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్ యూనిట్ 1,2,3 విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించారు. ఈ సందర్భంగా చంద్రముఖర్జి మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలను ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆయా గ్రామాల్లో స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, కళాశాలలోని 18 విభాగాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Sun, 22 July 2018
https://epaper.ntnews.com/c/30546135

## తారా కళాశాలలో స్వచ్ఛభారత్



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

సంగారెడ్డి అర్బన్, జూలై 21 : సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలోని తరగతి గదులు, పరిసరాలను స్వచ్ఛభారత్, స్వచ్ఛ కళాశాల పేరుతో శుభ్రపరిచారు. ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత

ఆంధ్రజ్యోతి
Sun, 22 July 2018
https://epaper.andhra

**Swachh Bharath Programme on 22-07-2018**

# విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా సంక్షేమాధికారి మోతి**




సమావేశంలో మాట్లాడుతున్న మోతి

**సంగారెడ్డి అర్బన్, జూలై 30:** కళాశాల విద్యార్థినులు ఎప్పుడూ అప్రమత్తతతో ఉండాలని జిల్లా సంక్షేమాధికారి మోతి సూచించారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడ్వాన్ సంస్థ సహకారంతో సోమవారం నిర్వహించిన 'వరల్డ్‌డే అగెనెస్టు ట్రాఫికింగ్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు, యువతులు లైంగిక వివక్షతకు, అక్రమ రవాణాకు గురవుతున్నందున నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మెడ్వాన్ కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ చంద్రా ముఖర్జీ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 31 July 2018 https://epaper.and

**Women Trafficking Programme on 30-.7-2018**

# ఎన్ఎస్ఎస్ జాతీయ శిబిరానికి అధ్యాపకుడు, విద్యార్థి ఎంపిక

**Andhra Jyothi 20-08-2018**





జగదీశ్వర్, రాకేష్

**సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 21:** మెదక్ జిల్లాలోని నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో 26నుంచి నిర్వహించనున్న ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ జగదీశ్వర్, బీఏ తృతీయ సంవత్సరానికి చెందిన విద్యార్థి రాకేష్ ఎంపిక య్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున వారు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ తెలిపారు.

## జాతీయ సమైక్యతా శిబిరానికి 'తారా' అధ్యాపకుడి ఎంపిక



డాక్టర్ జగదీశ్వర్, అర్థశాస్త్ర అధ్యాపకుడు



రాకేశ్, బీఏ విద్యార్థి

సంగారెడ్డి చౌరస్తా : జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), జాతీయ సమైక్యతా శిబిరానికి స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ జగదీశ్వర్ ఎంపికయ్యారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో గల బీవీఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈ నెల 26నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు 7రోజుల పాటు జరిగే ఎన్ఎస్ఎస్ జాతీయ సమైఖ్యతా శిబిరానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున తారా కళాశాల నుంచి అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ జగదీశ్వర్ కాంటిజంట్ లీడర్‌గా ఎంపికయ్యారని మంగళవారం ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ వెల్లడించారు. వివి ధ రాష్ట్రాల నుంచి పాల్గొనే సమైఖ్య శిబిరానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున 9మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందానికి డాక్టర్ జగదీశ్వర్ సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. అదే విధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున పాల్గొనే 9 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లలో తారా కళాశాలకు చెందిన బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థి రాకేశ్ ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని ఆమె అభినందించారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్, హరితహారం, వివిధ అవగాహన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సమన్వయకర్త ప్రొఫెసర్ చంద్రూనాయక్ కళాశాల నుంచి వీరిద్దరికి శి[illegible] ధన్యవాదాలు తెలిపారు.

**Namaste Telangana 20-08-2018**

**Dr. G. Jagadishwar Programme Officer and Ch. Rakesh selected for NSS National Integration Camp held at Narsapur, Telangana.**

## పండుగ వాతావరణంలో...

ఇదిలా ఉండగా, జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో హరిత పాఠశాల- హరిత తెలంగాణ కార్యక్రమం కొనసాగింది. పాఠశాలలతో పాటు జిల్లాలోని జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో హరితహారం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ఆవరణలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ, జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారి మోతిలు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని, అనంతరం మొక్కలు నాటారు. కళాశాలలోని ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు హరితహారం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదే



తారా కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఐసీడీఎస్ పీడీ మోతి, ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

## విద్యాసంస్థల్లో ఘనంగా 'హరితహారం'

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 25 : సంగారెడ్డిలోని అన్ని విద్యాసంస్థల్లో హరితహారం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి మోతి, వైస్ ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



కల్పగూర్‌లో హరితహారంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## తారా కళాశాలలో హరితహారం




ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థులు

కొండాపూర్(సంగారెడ్డి): తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, 3, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులచే పట్టణంలో హరితహారం అవగాహన ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణ సమతుల్యాన్ని సాధించవచ్చునని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత యువతపై ఉందని సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో అశోక, పూల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ అధికారులు, మాతా శిశు సంక్షేమ శాఖ అధికారి మోతి, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 26 August 2018
https://epaper.sakshi.com/c

**Haritha Haram Programme on 25-08-2018**

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

★ విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించటం కూడా ముఖ్యమని కళాశాల విద్యా శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురుపూజ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా

తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండేలా చైతన్య పరచాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక శ్రీ గాయత్రీ

## విద్యార్థులకు నైతిక విలువలు బోధించాలి



డా. శ్రీరాములును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు

సంగారెడ్డి చౌరస్తా :విద్యార్థులలో సామాజిక, నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించాలని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మాజీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరాములు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాములు మాట్లాడుతూ కళాశాల విద్యనందుకునే విద్యార్థులందరూ సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని స్పష్టం చేశారు. బావి భారత నిర్మాణం నాలుగు గోడల మధ్య జరుగుతుందనేది వాస్తవమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జి మాట్లాడుతూ కొవ్వొత్తిలా కరిగిపోతూ ప్రపంచానికి వెలుగునందించేవారే ఉపాధ్యాయులన్నారు. అంతకుముందు కళాశాల విద్యార్థులు అధ్యాపకులందరికీ పుష్పాలను అందజేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీరాములును కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జిని కళాశాల అధ్యాపక బృందం సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజుమ పద్మజ, ఎన్‌సీసీ అధికారి మనోజ్, అధ్యాపకులు డా. ఆకుల వెంకటేశం, అభిజిత్, రతన్‌కుమార్, శ్రీధర్, రత్నప్రభ, జోత్స్న, ప్రవీణ పాల్గొన్నారు.

**Teachers Day on 05-09-2018**

## నేను ఓటరుగా నమోదు అయ్యాను.. మరి మీరూ ?

**తారా విద్యార్థులతో కలెక్టర్ హన్మంతరావు**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హన్మంతరావు

సంగారెడ్డి చౌరస్తా: నేను ఓటరుగా నమోదు అయ్యాను.. మరీ మీరూ ?అనే అంశంపై గురువారం జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో శుక్రవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో నిర్వహించిన ఓటరు నమోదు అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కళాశాల సెమినార్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న ప్రతి విద్యార్థి 18 ఏండ్లు పూర్తయితే ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 70వేల మంది యువత ఉంటే కేవలం 2 వేల మంది మాత్రమే ఓటరుగా నమోదు కావడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండటంలో యువత ముందుంటుందని కలెక్టర్ గుర్తు చేశారు. సరైన నాయకున్ని ఎన్నుకునే యువత ఓట్ల శాతం తక్కువగా ఉండటం సరికాదన్నారు. 2018 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు www.nvsp.in వెబ్‌సైట్‌లో చూసుకోవాలన్నారు. లేకపోతే వెంటనే అదే వెబ్‌సైట్‌లోని ఫారం బిని పూర్తి చేసి అప్‌లోడ్ చేయాలన్నారు. సంబంధిత బూత్ స్థాయి అధికారిని సంప్రదించి ఫారం బిలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా www.ceotelangana.nic.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 25లోగా కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉన్నదని కలెక్టర్ స్పష్టం చేశారు. తారా కళాశాలలోని ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు కావాలన్నారు. అయితే దోస్త్ ద్వారా ప్రవేశాలు జరిగినందున ఇతర జిల్లాల విద్యార్థులు కూడా కళాశాలలో చదువుతున్నారని, వారు కూడా వెబ్‌సైట్‌లో ఓటరుగా నమోదు కావాలని, సంబంధిత జిల్లా అధికారులు వారికి ఓటరు ఐడీ కార్డు అందజేస్తారని కలెక్టర్ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్‌కార్డుతో సహా ఓటర్ ఐడీ ప్రధానమైనదని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఓటు అనేది మంచి నాయకున్ని ఎన్నుకునే వజ్రాయుధంగా కలెక్టర్ అభివర్ణించారు. అదేసమయంలో అనర్హులకు ఓటరు జాబితాలో చోటు లేదని స్పష్టం చేశారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది విద్యార్థులతో ఫారం బిని పూర్తి చేయించారు.

### ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్

మామూలుగా ర్యాలీని ప్రారంభించి కొంత దూరం వెళ్లే కలెక్టర్లను చూశాం, కాని ర్యాలీ మొదలు పెట్టి ఆ ర్యాలీ పూర్తయ్యే వరకు విద్యార్థులతో నడిచి కలెక్టర్ హన్మంతరావు విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఓటరు అవగాహన ర్యాలీని ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీతో కలిసి ప్రారంభించిన కలెక్టర్ ర్యాలీ పూర్తయ్యే వరకు విద్యార్థులతో ఉన్నారు. స్థానిక తారా కళాశాల వద్ద ప్రారంభమయిన ఈ ర్యాలీ ప్రశాంత్ నగర్ సాయిబాబా మందిరం, బాలాజీ నగర్‌ల మీదుగా తిరిగి తారా కళాశాలకు ర్యాలీ చేరుకున్నది. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పట్టణంలో విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Sat, 15 September 2018
epaper.ntnews.com/c/32199365

**District Collector M. Hanumantha Rao participated In the Voter Awareness Programme held in the college campus 0n 14-09-2018.**

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటిం

సంగారెడ్డి చౌరస్తా : పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని సంయుక్త కలెక్టర్ నిఖిల పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు శనివారం స్వచ్ఛతాహీ సేవ పక్షోత్సవాలను జిల్లాలో నిర్వహించారు. స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో జేసి జెండా ఊపీ ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అంతకుముందు విద్యార్థులతో ఆమె స్వచ్ఛతాహీ సేవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహీ సేవలో భాగంగా ఈ నెల 15నుంచి అక్టోబర్ 2వరకు ప్రత్యేక కార్యక్రమాలను జిల్లాలో నిర్వహిస్తున్నట్టు వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో బహిరంగ మల మూత్ర విసర్జనపై పూర్తిగా అవగాహన కల్పించి సాంఘీక దురాచారాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ నిర్మించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని జేసి స్పష్టం చేశారు. కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడంలో యువతరం ముందుండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ, స్వచ్ఛ గ్రామీణ్ ప్రతినిధి స్వామి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఏవో దినేశ్ శుక్లా, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జగదీశ్వర్, నాగరాజ్, మనోజ్, పద్మజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీ నిఖిల

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Sun, 16 September 2018 epaper.ntnews.com/c/32222845

# నవ సమాజ స్థాపనకు యువతే కీలకం

## తారా కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

సంగారెడ్డి చౌరస్తా: నవసమాజ స్థాపనలో యువత పాత్ర కీలకమని స్థానిక తారా డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ పేర్కొన్నారు. సోమవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1,2,3 విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ ప్రారంభించి, విద్యార్థులతో పాటు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తీసి స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, పద్మజ, నాగరాజ్, ఎన్‌సీసీ అధికారి మనోజ్, అధ్యాపకులు ఆకుల వెంకటేశం సంతోషి, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Tue, 25 September 2018 epaper.ntnews.com/c/32515811

**Sangareddy District Joint Collector Nikhila participated in the Swachhatha Hi Seva Programme**

**NSS Day on 24-09-2018**







# చదువులమ్మ ఒడిలో బతుకమ్మ

తారా కళాశాలలో ముందస్తు సందడి





# తారా కళాశాలలో బతుకమ్మ వేడుకలు

- సందడి చేసిన విద్యార్థినులు
- ఆకట్టుకున్న బతుకమ్మలు

సంగారెడ్డి చౌరస్తా: బతుకమ్మ వేడుకలతో విద్యార్థినులు సంబురాలు చేశారు. స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలను అధికారికంగా విద్యార్థినులు సుఖసంతోషాలతో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా కళాశాలలో వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఆర్ట్స్, సైన్స్, కామర్స్ విభాగాల విద్యార్థినులందరూ సంప్రదాయ దుస్తులతో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీతో కలిసి ఆయా బతుకమ్మలను కళాశాల ముందుంచి ప్రత్యేక పూజలు చేసి అందరూ కలిసి బతుకమ్మ ఆడారు. విద్యార్థినులు ఈ సందర్భంగా కోలాటాలు ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం అటుకులు, బెల్లంతో కూడిన ప్రసాదాన్ని అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధ్యాపకులు డాక్టర్ రత్నప్రభ, డాక్టర్ మంజుశ్రీ, శ్రావణి, పద్మజ, సంతోషి, శ్రీమతిబాయి, సూపరింటెండెంట్ శ్రీలత, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



తారా కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Sun, 07 October 2018 epaper.ntnews.com/c/32891186

**Bathukamma Festival on 06-10-2018**

# ఉక్కుమనిషి సేవలు ఆదర్శణీయం

సంగారెడ్డి చౌరస్తా: జాతిని జాగృతం చేయడంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్ చేసిన సేవలు అందరికి ఆదర్శప్రాయమని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్ అన్నారు. సర్దార్ వల్లాభాయ్ పటేల్ 141వ జయంతి సందర్భంగా బుధవారం కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్లు-1,2,3, ఎన్సీసీ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేసి పటేల్ సేవలను కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ దేశ ప్రజల ఐక్యతతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు చదువుతో



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దామోదర్, అధ్యాపకులు డా.ఎ.శంకర్‌కుమార్, నాగరాజు, డా.అనిత, మోహన్‌రావు, వినయ్‌కుమార్, జ్యోత్స్న పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత అందరి ధ్యేయం కావాలి

- **తారా ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్స్‌పాల్ డా.చంద్రముఖర్జి**

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజలందరి ధ్యేయం జాతీయ సమైక్యత కావాలని, కులమత వర్గాల భేదభావాన్ని వీడి ప్రజలంతా కలిసిమెలసి ఉండాలని తారా ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్స్‌పాల్ డా.చంద్రముఖర్జి అన్నారు. జాతీయ ఏక్తా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కాలేజీలో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో క్విజ్, డిబేట్ కార్యక్రమాలను నిర్వహించారు. దేశంలో అనేక మతాలు, కులాలు, భాషలు, సంప్రదాయాలు కలిగిన వారు ఉన్నారని, వారంతా జాతీయ ఏక్తాతో జీవిస్తున్నారని తెలిపారు. దీన్ని కొనసాగించేందుకు మనమంతా దాన్ని పరిరక్షించాలని కోరారు. భారతదేశం ప్రపంచదేశాలకే ఆదర్శంగా నిలిచేలా పాటుపడాలన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. భావి తరాల బాధ్యత యువతరంపైనే ఉందన్నారు. స్వాతంత్ర్యం తరువాత 500పైగా సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేసిన సర్దార్ వల్లభబాయి పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. 'జాతీయ సమైక్యత సాధన.. ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై డిబేట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్సీసీ అధికారి మనోజ్, ఎన్ఎస్ఎస్ అధికారి జగదేశ్వర్, నాగరాజు, పద్మజ, అధ్యాపకులు విశ్వేశ్వర్‌శర్మ, జలీల్, జ్యోత్స్న, డా.వెంకటేశం, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి



పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ
Wed, 31 October 2018
epaper.navatelangana.com/c/35157824

**National Ekta Divas on 30-10-2018**

# విద్యతోనే వెలుగులు..

సంగారెడ్డి చౌరస్తా : విద్యతోనే ప్రతిఒక్కరి జీవితంలో వెలుగులు నిండుతాయని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తారా కళాశాలలో జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా వారం విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల విజేతలకు ఆమె బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యతోనే విజ్ఞానం పెరుగుతుందన్నారు. చదువుకు ఉన్న ప్రాధాన్యతను విద్యార్థులకు ఈ సందర్భంగా వివరించారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వెంకటేశం, డాక్టర్ జోత్స్న, ప్రవీణ, డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ జగదీశ్వర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




విజేతలకు బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ

Tue, 13 November 2018
epaper.namasthetelangaana.com/c/33923793

# ...నంగా జాతీయ విద్యాదినోత్సవం

...పూర్(సంగారెడ్డి): పట్టణంలోని తారా ...్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మౌలానా ... కలాం ఆజాద్ జయంతిని పురస్కరించు ...తీయ విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వ ...రు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ...ద్రముఖర్జీ మాట్లాడుతూ భారత జాతీయ ...ంలో చురుకుగా పాల్గొని స్వాతంత్ర్యం ... తరువాత ప్రధానమంత్రి జవహర్ లాల్ ... మంత్రి వర్గంలో మొదటి విద్యాశాఖ ...గా అబ్దుల్ కలాం ఆజాద్ పని చేశార ... ఆయన భారతీయ విద్యా విధానాన్ని ...కు తీసుకెళ్లిన గొప్ప మానవతావాది అని ...రు.భారత దేశం వలస విద్యా వ్యవస్థలో ...మైన మార్పులను తీసుకువచ్చిన గొప్ప ...కుడు, దేశీయ విద్యా అవసరాలకు అనుగు...మైన ఐఐటీల ఏర్పాటు, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించింది ఆజాద్ అని తెలిపారు.జాతీయ ...హించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు




విద్యార్థికి బహుమతి అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

సాక్షి Tue, 13 November 2018
epaper.sakshi.com/c/33922272

# 'తారా'లో జాతీయ విద్యాదినోత్సవం

**అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి**



బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

సంగారెడ్డి అర్బన్, నవంబరు 12: అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. భారతీయ విద్యా విధానాన్ని తీర్చిదిద్దిన మానవతావాది అబుల్ కలాం ఆజాద్ అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ కొనియాడారు. అబుల్ కలాం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు ప్రవీణ, జోత్స్న, మంజూశ్రీ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 13 November 2018
andhrajyothy.epaper-orig

# తార డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ

## విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు

**నవతెలంగాణ-సంగారెడ్డి**

కేంద్రంలో మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని సోమవారం సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలో 'జాతీయ విద్యా దినోత్సవాన్ని' నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ అధ్యక్షత వహించారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్‌లో భారత మొదటి విద్యా శాఖ మంత్రిగా అబ్దుల్ కలాం ఆజాద్ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. దేశంలో అప్పటి వరకు ఉన్న బ్రిటీష్ విద్యా విధానంలో పెను మార్పులు తీసుకొచ్చి దేశ పరిస్థితులకు అనువైన విద్యా విధానాన్ని అమల్లోకి తెచ్చిన దార్శనికుడు ఆయన అని కొనియాడారు. విద్యకు బడ్జెట్ కేటాయింపులు, ఐఐటీలు, యూజీసీల వంటి సంస్థల ఏర్పాటుకు ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. దేశంలో ఆధునిక విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిన ముందుచూపు కలిగిన నాయకుడు ఆజాద్ అని పేర్కొన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయన మరణానంతరం 'భారత రత్న' బిరుదుతో సత్కరించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు ప్రవీణ, జ్యోత్స్న, మంజుశ్రీ, వెంకటేశం, సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ Tue, 13 November 2018
epaper.navatelangana.com/c/33924334

**Observed National Education Day on 12-11-2018**

4 నమస్తే తెలంగాణ ఆదివారం 2, డిసెంబర్ 2018- సంగారెడ్డి

# ప్రతి ఒక్కరూ తమ హెచ్ఐవీ స్థితిని తెలుసుకోవాలి

## ఎయిడ్స్ భయంకరమైనది : ప్రొఫెసర్ హరగోపాల్

సంగారెడ్డి చౌరస్తా: ఏయిడ్స్ వ్యాధి భయంకరమైనదని ప్రముఖ రాజనీతి శాస్త్ర ఆచార్యుడు, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్‌కు మందులేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఈ వ్యాధిపై అవగాహన కల్పించి దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అయితే ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, కలుషిత రక్తాన్ని వాడటం ద్వారా, అసాంఘిక లైంగిక కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా హెచ్ఐవీ సోకే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

# 'ఎయిడ్స్ భూతాన్ని తరిమికొడదాం'

**నవతెలంగాణ-సంగారెడ్డి టౌన్**

సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, 3ల ఆధ్వర్యంలో ఎయిడ్స్ డేను శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజనీతిశాస్త్ర ఆచార్యులు ప్రొ.హరగోపాల్ ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. ఎయిడ్స్ ప్రాణంతాక వ్యాధి అని, దీనికి మందులేదని నివారణ ఒక్కటే మార్గమని, ఎయిడ్స్ వ్యాధిపై సమాజంలోని ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. నిరక్షరాస్యులకు, గ్రామీణులకు వ్యాధిపై తెలియజెప్పాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, అధ్యాపకులు జ్యోత్స్న, మంజుశ్రీ, విద్యాసాగర్, జలీల్, రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రొ.హరగోపాల్

**పయనీర్ స్కూల్‌లో అవగాహన సదస్సు**

స్థానిక పయనీర్స్ పాఠశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ సిహెచ్. రాజారావు మాట్లాడుతూ ప్రతీఒక్కరు ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, నివారణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించేలా బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.


పయనీర్ స్కూల్‌లో విద్యార్థుల అవగాహన

నవతెలంగాణ Sun, 02 December 2018
epaper.navatelangana.com/c/34515424

సంగారెడ్డి | ఆదివారం | డిసెంబర్ | 2 | 2018 సాక్షి

# ఎయిడ్స్ భూతాన్ని తరిమికొడదాం

కొండాపూర్(సంగారెడ్డి): ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధి, దీన్ని నివారించేందుకు నివారణ ఒక్కటే మార్గమని ఎయిడ్స్‌ను భారతదేశం నుంచి తరమికొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. శనివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా రాజనీతిశాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, కలుషిత రక్తాన్ని వాడడం, అసాంఘీక కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల హెచ్ఐవీ సోకే అవకాశం ఉందన్నారు. హెచ్ఐవీ వైరస్, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్గించేందుకే ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జగదీశ్వర్ తెలిపారు. సామాజిక, ప్రకృతి కారణాల వల్ల ఈ వ్యాధికి గురైన వారిని సమాజంలో ఒకరిగా మనం గుర్తించాలని, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను మనతో పాటు సాధారణ పౌరులుగానే గుర్తించి, ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు నాగరాజు, పద్మజా, అధ్యాపకులు జ్యోత్స్న, మంజుశ్రీ, విద్యాసాగర్, జలీల్, రతన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు



ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

**ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన...**

సంగారెడ్డి మండల పరిధిలో పోతిరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులు ఎయిడ్స్‌వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎయిడ్స్‌ను నివారించవచ్చన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తిని సమాజంలో మనతో పాటు గౌరవాన్ని ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రయోగాత్మకంగా చిత్రాలను గీయడమే కాకుండా ఎయిడ్స్ గుర్తు ఆకారాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకీర్, సైన్స్ ఉపాధ్యాయులు లావణ్య, నేహా బేగంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**World AIDS Day Observed on 01-12-2018**

# వెబ్‌కాస్టింగ్ సజావుగా సాగాలి: జేసి



సూచనలు చేస్తున్న జేసీ నిఖిల

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ విధులు సక్రమంగా నిర్వహించాలని సంయుక్త పాలనాధికారిణి నిఖిల సూచించారు. గురువారం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ విధులపై స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పరిపాలన కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంపికైన విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తున్నామని, విధులు ముగియగానే వాటిని జాగ్రత్తగా తీసుకువచ్చి కలెక్టరేట్ ఏవోకు అప్పగించాలని పేర్కొన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను ట్యాబ్‌లలో నిక్షిప్తం చేయాలని సూచించారు.

### కొందరికే విధులపై నిరసన

వెబ్‌కాస్టింగ్ విధులకు 600 మంది విద్యార్థులు అవసరమని అధికారులు చెప్పడంతో విద్యార్థులు పరిపాలన కార్యాలయానికి చేరుకున్నారు. మధ్యాహ్నం వరకు నిరీక్షించాల్సి వచ్చిందని, తీరా 250 మందికే అవకాశం ఇచ్చారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను రెండు రోజులుగా ఎందుకు తిప్పుకుంటున్నారని ప్రశ్నించారు. విధులు కేటాయించకపోవడంపై పరిపాలన కార్యాలయంలో నిరసన వ్యక్తంచేశారు. పోలీసులు వచ్చి సర్దిచెప్పడంతో వారు శాంతించారు.



వెబ్‌కాస్టింగ్ శిక్షణకు హాజరైన విద్యార్థులు

# వెబ్ క్యాస్టింగ్‌తో ప్రత్యేక నిఘా..

- కలెక్టరేట్ నుంచి బయలుదేరిన బృందాలు
- 250కు గాను 600 మందిని పిలిపించిన అధికారులు
- అసహనంతో ఆందోళనకు దిగిన విద్యార్థులు



విద్యార్థులను ఎంపిక చేసి ట్యాబ్‌లను అందజేస్తున్న జేసీ నిఖిల

సంగారెడ్డి టౌన్: జిల్లాలో ఎన్నికలను సజావుగా, పటిష్ఠ నిఘాలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నది. ఈ క్రమంలో గురువారం కలెక్టరేట్ నుంచి ఆయా నియోజకవర్గాలకు వెబ్ క్యాస్టింగ్ బృందాలు బయలుదేరి వెళ్లాయి. సంయుక్త కలెక్టర్ నిఖిల నియోజకవర్గాల వారీగా వెబ్ క్యాస్టింగ్ నిర్వాహకులను ఎంపిక చేసి వారికి ట్యాబ్‌లను అందజేశారు. పోలింగ్ కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు పాటించాల్సిన పలు సూచనలు, సలహాలు చేశారు. వెబ్ క్యాస్టింగ్ బృందాల ఎంపిక ఒకింత గందగోళానికి దారి తీసింది. పోలీసులు వచ్చి వారించినా సహనం కోల్పోయిన విద్యార్థులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే జిల్లాలోని 1,479 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కోసం వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులను ఎంపిక చేశారు. అయితే ఇంజినీరింగ్ విద్యార్థులు వారికి పరీక్షలు ఉన్నాయని చాలా వరకు ఎన్నికల విధులకు విముఖత చూపారని తెలిసింది. దీంతో స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి విద్యార్థులను ఎంపిక చేసి అంతకుముందు రోజు శిక్షణ కూడా ఇచ్చారు. అధికారుల ఆదేశాల మేరకు కళాశాల నుంచి దాదాపు 600 మంది విద్యార్థులు కలెక్టరేట్ ఆడిటోరియానికి చేరుకున్నారు. జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి ఉదయం 9 గంట్లలోగా విద్యార్థులు కలెక్టరేట్‌కు చేరుకోగా మధ్యాహ్నం 2 గంటల తరువాత ఎంపిక ప్రక్రియ మొదలైంది. అయితే తమకు కేవలం దాదాపు 250 మంది మాత్రమే అవసరమని, మిగతా వారు వెళ్లాల్సిందిగా సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో విద్యార్థులు అసహనానికి లోనయ్యారు. ఉదయం అల్పాహారం, మాధ్యాహ్నం భోజనం కూడా లేకుండా ఉన్నామని, లగేజ్‌తో వచ్చిన తాము ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. మీకు 250 మంది మాత్రమే అవసరమైతే 600 మందిని ఎందుకు పిలిచారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థులు భగ్గుమన్నారు.

తమందరికీ సర్టిఫికెట్‌తో డబ్బులు ఇవ్వాల్సిందేనని అధికారులతో పట్టుబట్టారు. సంబంధిత కళాశాల అధ్యాపకుడు నచ్చజెప్పడంతో శాంతించిన విద్యార్థులు సాయంత్రం 5 గంటల వరకు వేచి చూసి చేసేదేమీలేక వెనుదిరిగి వెళ్లారు. మరోవైపు ఒక్కో నియోజకవర్గం వారీగా మొత్తం ఐదు నియోజకవర్గాలకు దాదాపు 250 మంది విద్యార్థులను ఎంపిక చేసి సాయంత్రానికి వివిధ ప్రాంతాలకు పంపించారు.



బస్సుల్లో బయలుదేరిన వెబ్ క్యాస్టింగ్ బృందాలు

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Fri, 07 December 2018
https://epaper.ntnews.com/c/34660302

**NSS Volunteers participated in the General Elections for Web Casting**

# విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి

**సంగారెడ్డి టౌన్:** జాతీయ సమైక్యతా శిబిరం, ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎన్ఎస్ఎస్ తరఫున ఎంపికై ఆయా శిబిరాలను విజయవంతంగా ముగించుకున్న విద్యార్థులను స్థానిక తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి అభినందించారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర మానవ వనరులు, యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ తరఫున కర్నాటకలోని బెలగావిలో నవంబరు 23 నుంచి 29వరకు జరిగిన శిక్షణ శిబిరంలో కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తారా ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అధ్యాపకుల అభినందన

సంగారెడ్డి టౌన్, డిసెంబరు 10: జాతీయ సమైక్యతా శిబిరం ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎన్ఎస్ఎస్ తరపున ఎంపికైన తారా కళాశాల బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి, అధ్యాపకులు సోమవారం అభినందించారు. కేంద్ర మానవ వనరులు, యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో కర్నాటకలోని బెలగావిలో నవంబరు 23నుంచి 29వరకు నిర్వహించిన శిబిరంలో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఐదుగురిలో కళాశాలకు చెందిన ఇద్దరు వలంటీర్లు జాబిలి, సాయికుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు, పద్మజ పాల్గొన్నారు.



వలంటీర్లను అభినందిస్తున్న అధ్యాపకులు

ఆంధ్రజ్యోతి Tue, 11 December 2018
https://epaper.andhrajyothy.com/c/34783995

**Principal Dr. Chandra Mukherji appreciating NSS Volunteers for their success in NIC and Pre- RD camps**



# ఆశలు తీరాలి.. ఆకాంక్షలు నెరవేరాలి

☛ యువత మనోగతం

☛ నేడు 'స్వామి వివేకానంద జయంతి'

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమే.. స్వామి వివేకానందుడి స్ఫూర్తి మంత్రమిదే. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతే కీలకం. యువతను నిర్లక్ష్యం చేస్తూ అభివృద్ధి కోసం ఎన్ని కోట్లు వెచ్చించినా, మరెన్ని పథకాలు తీసుకువచ్చినా ప్రయోజనం ఉండదు. యువత ఏం కోరుకుంటున్నారు? వారి ఆశలు, ఆకాంక్షలు ఏమిటి? అన్న అంశాలపై ప్రభుత్వాలు దృష్టిసారించాల్సిన అవసరముంది. నేడు 'స్వామి వివేకానంద జయంతి' సందర్భంగా స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ అభిప్రాయాలు 'న్యూస్‌టుడే'తో వ్యక్తంచేశారు. వారి మాటల్లోనే..



యువత →

### వసతులు మెరుగవ్వాలి

\- హేమలత, బీఎస్సీ, ప్రథమ



ప్రభుత్వ విద్యా సంస్థల్లో సదుపాయాల మెరుగుకు చర్యలు తీసుకోవాలి. ఎక్కువ మంది పేదలు చదివేది ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే. కళాశాలల్లోనూ ఫర్నిచర్, తాగునీటి వసతికి ఇబ్బందులు ఉండటం సరికాదు. విద్యార్థులకు చదువుకునేందుకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి.

### యువతకు అవకాశం ఇవ్వాలి

\- భానుప్రకాశ్, బీఎస్సీ ద్వితీయ



యువతకు రాజకీయరంగంలో ఎదిగేందుకు అవకాశం ఇవ్వాలి. కొత్త తరాన్ని రాజకీయాల్లోకి రాకుండా అడ్డుకోవడం తగదు. మార్పు యువతతోనే సాధ్యమని ప్రసంగాలు చేస్తూ మరో వైపు వారు ఎదిగేందుకు అవకాశాలు కల్పించకపోవడం ఎంతవరకు సమంజసం. రాజకీయ పార్టీల వైఖరిలో మార్పురావాలి.

### విద్యా విధానంలో మార్పులు

\- సౌమ్య, బీఏ తృతీయ



ప్రస్తుతం విద్యా విధానంలో మార్పులు రావాల్సిన అవసరముంది. ఎంత చదివినా ఉద్యోగాలు రావడం కష్టంగా మారింది. స్వయం ఉపాధిలోనూ రాణించలేని పరిస్థితి. విద్యా విధానమే దీనికి కారణం. చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ రాణించేందుకు ఉపయోగపడేలా విద్యా విధానంలో మార్పులు రావాల్సిన అవసరముంది.

### ఉపాధి అవకాశాల కల్పన ముఖ్యం

\- సంతోష, బీకాం, ద్వితీయ



ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దొరకని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. ఇలాంటి తరుణంలో స్వయం ఉపాధి అవకాశాల మెరుగుకు బాటలు పడాలి. అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు పథకాలు రూపొందించాలి. ఉద్యోగాల కల్పన చర్యలపై దృష్టి సారించాలి. అప్పుడే యువతకు మేలు చేకూరే అవకాశం ఉంటుంది.

### నిధుల కేటాయింపు పెంచాలి

\- లక్ష్మణ్, బీఏ ద్వితీయ



యువజన సంక్షేమానికి నిధుల కేటాయింపు పెంచాలి. బడ్జెట్‌లో ప్రస్తుతం యువజన సంక్షేమ కార్యక్రమాలకు అరకొర నిధులతో సరిపెడుతున్నారు. దీనివల్ల స్వయం ఉపాధికి కూడా సరైన ప్రోత్సాహం లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జిల్లా యువజన సంక్షేమ శాఖ ఉన్నా ఎలాంటి ఆ కార్యాలయం ద్వారా ఎలాంటి కార్యక్రమాలు అమలుకాని పరిస్థితి నెలకొంది.

### నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాలు

\- వసంత, బీకాం, తృతీయ



జిల్లాలో ఉపాధికి వనరులు ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేనన్ని పరిశ్రమలు ఇక్కడ ఉండటం వరమే. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు లేకపోవడంతో ఉపాధికి దూరమవుతున్న పరిస్థితి. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుతో ప్రయోజనం ఉంటుంది. ఈ విషయాన్ని పాలకులు గుర్తించాలి.

**National Youth Day on 12-01-2019**

**District Level Youth Parliament Selections at Tara Government College(A), Sangareddy, Sangareddy District from 12-01-2019 to 18-01-2019 organised by NSS Units and NYK**




## 24న జిల్లా యువజన పార్లమెంట్



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న విష్ణుదేవ్, వెంకటేశం, కేసీరెడ్డి

బన్సీలాల్‌పేట్, న్యూస్‌టుడే: విజన్ 2022 లఘుచిత్రం రూపొందించేందుకు ఈనెల 24న హైదరాబాద్ జిల్లా యువజన పార్లమెంటు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి విష్ణుదేవ్ తెలిపారు. శనివారం యూత్ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని అనుసరించి విజన్ 2022 లఘుచిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు కలిగి ఉండి ఎన్నికల్లో పోటీ చేయలేని యువత అభిప్రాయాలు, ఆలోచనలు ఇందులో ఉంటాయన్నారు. యూత్ పార్లమెంటు జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. జిల్లా స్థాయి పార్లమెంటులో అర్హతకు ఆన్‌లైన్ స్క్రీనింగ్ ద్వారా ఎంవైజీవోవీ.ఇన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 17, 18, 19 తేదీల్లో సికింద్రాబాద్ పీజీ కళాశాలలో జరిగే స్క్రీనింగ్‌కు కూడా హాజరుకావచ్చన్నారు. ఇక్కడ, ఆన్‌లైన్ ద్వారా ఎంపికైన వారు జిల్లా యువజన పార్లమెంటుకు అర్హులన్నారు. కార్యక్రమంలో ఎన్‌వైకే హైదరాబాద్ జిల్లా సమన్వయకర్త ఆర్.వెంకటేశం, కేసీ రెడ్డి; ప్రాజెక్ట్ సమన్వయకర్త అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ పార్లమెంట్ ఎంపికలకు ఆహ్వానం



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకం, నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న యూత్ పార్లమెంట్ ఎంపికల్లో యువత పాల్గొనాలని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి పేర్కొన్నారు. ఈ మేరకు రూపొందించిన గోడపత్రికను గురువారం స్థానిక కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 25న సిద్దిపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యువజన పార్లమెంట్ ఉంటుందని తెలిపారు. యువజన పార్లమెంటులో పాల్గొనే వారిని ఎంపిక చేసేందుకు ఈనెల 17 నుంచి 19 వరకు తారా డిగ్రీ కళాశాలలో స్క్రీనింగ్ టెస్టు ఉంటుందని పేర్కొన్నారు. 18-25 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, యూత్ పార్లమెంట్ స్క్రీనింగ్ టెస్ట్‌లో ఇచ్చిన అంశంలో మూడు నిమిషాలు మాట్లాడాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు, రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు జాతీయ స్థాయి యువజన పార్లమెంటుకు అర్హత సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, ఎన్‌వైకే ప్రతినిధి అశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ పార్లమెంట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

సంగారెడ్డి అర్బన్, నమస్తే తెలంగాణ : జిలా స్థాయి యూత్ పార్లమెంట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని నెహ్రూ యువ కేంద్రం కో–ఆర్డినేటర్లు జగదీశ్వర్, నరేశ్‌లు సోమవారం తెలిపారు. ఈ దరఖాస్తులు ఈ నెల 18 వ తేదిలోగా చేసుకోవాలని సూచించారు. దేశ యువతరం భావాలను విధాన రూపంలో ప్రతిబింబిచాలనే ఉద్దేశంతో దేశ రాజధానిలో జాతీయ స్థాయి యూత్ పార్లమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యూత్ పార్లమెంట్‌ను ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేట కేంద్రంగా ప్రభుత్వ బాలికల డిగ్రీ కళశాలలో ఈ నెల 25న జరుగుతుందన్నారు. యూత్ పార్లమెంట్‌లో పాల్గొనేవారు ఎటువంటి విద్యార్హత లేదని, 18సంవత్సరాలు నుంచి 25ఏండ్ల వయస్సు వారు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్ innovate.mygovt.in/youth.parliment ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళశాలలో చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ 18,19 తేదీలలో సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి కార్యాలయం నంబరు 08457-222529, తారా ప్రభుత్వ డిగ్రీ కళశాల అధికారి జగదీశ్వర్-9441069020, నరేశ్-9000582450లను సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Tue, 15 January 2019
https://epaper.ntnews.com/c/35800203

# యూత్ పార్లమెంట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డిజోన్: దేశ యువతరం భావాలను విధాన రూపకల్పనలో ప్రతిబింబించాలనే ఉద్దేశంతో దేశ రాజధాని ఢిల్లీలో జాతీయస్థాయి యూత్ పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు తారా ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువకేంద్రం ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేట కేంద్రంగా ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో ఈ నెల 25న జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ జరుగుతుందన్నారు. దీనికి ఎలాంటి విద్యార్హత లేదని, 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు పాల్గొన వచ్చన్నారు. ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో i nnov-ate.m ygovt.i n/ yo uth. par iame nt ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అదనపు సమాచారం కోసం నెహ్రూ యువకేంద్రం జిల్లా కార్యాలయం 08457-222529, ఎన్ఎస్ఎస్ జగదీశ్వర్ 94410 69020, నరేశ్ 90005 82450 లను సంప్రదించవచ్చన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Tue, 15 January 2019
https://epaper.sakshi.com

# స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలి

కొండాపూర్(సంగారెడ్డి): జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), నెహ్రూ యువజన కేంద్రం (ఎన్‌వైకే) సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేటలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 25న నిర్వహించే యూత్ పార్లమెంట్ ఎంపికల కోసం సంగారెడ్డిలోని తారా కళాశాలలో ఈ నెల 17 నుండి 19 వరకు స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నట్లు తారా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ తెలిపారు. గురువారం తారా కళాశాలలో నిర్వహించిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లలో పాల్గొనే వారు 18 నుండి 25 సంవత్సరాలలోపు ఉండాలని సూచించారు. ఇచ్చిన అంశంపై మూడు నిమిషాలు మాట్లాడాలన్నారు. ఆసక్తి కలిగిన యువత పదవ తరగతి సర్టిఫికెట్‌తోపాటు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని హాజరు కావాలని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు వరంగల్‌లో జరిగే రాష్ట్ర యువజన పార్లమెంట్ సదస్సులో పాల్గొంటారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఢిల్లీలో నిర్వహిస్తున్న జాతీయ యువజన పార్లమెంట్‌లో రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు పాల్గొంటారని తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యువజన పార్లమెంటు ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. జాతీయ స్థాయిలో విజేతలకు ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకోసం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జగదీశ్వర్ సెల్ : 9441069020 నంబర్లో సంప్రందించాలని తెలిపారు.




మాట్లాడుతున్న చంద్రముఖర్జీ

సాక్షి
Fri, 18 January 2019
https://epaper.sakshi.com/c/35883790

# 25న జిల్లా యూత్ పార్లమెంట్‌కు ఎంపికలు



**నవతెలంగాణ-సంగారెడ్డి**

జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్), నెహ్రూ యువ కేంద్రం(ఎన్‌వైకే) సంయుక్త ఆధ్వర్యంలో 25న సిద్దిపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించబడే జిల్లా యువజన పార్లమెంట్‌కు 17 నుండి 19 వరకు సంగారెడ్డిలోని తార ప్రభుత్వ కళాశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ డా.చంద్రముఖర్జీ గురువారం తెలిపారు. ఈ టెస్ట్‌లో పాల్గొనేవారు 18 ఏండ్ల నుండి 25ఏండ్ల మధ్య ఉండాలని ఇచ్చిన అంశంపై 3 నిమిషాలు మాట్లాడాలన్నారు. ఆసక్తి కల్గిన యువత ఎస్ఎస్‌సి సర్టిఫికెట్/పుట్టిన ధ్రువీకరణ పత్రంతో స్క్రీనింగ్ టెస్ట్‌లో పాల్గొనవచ్చని ఆమె వివరించారు.

నవతెలంగాణ Fri, 18 January 2019
epaper.navatelangana.com/c/35877943

# కళాశాలలో స్క్రీనింగ్ టెస్ట్‌లు ప్రారంభం



స్క్రీనింగ్ టెస్ట్‌ల కరపత్రాన్ని విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్

**సంగారెడ్డి అర్బన్, నమస్తే తెలంగాణ:** జాతీయ సేవాపథకం (ఎన్‌ఎస్‌ఎస్) నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఈ నెల 25న జరిగే యువజన పార్లమెంట్‌కు తారా కళాశాలలో స్క్రీనింగ్ టెస్ట్‌లు మూడురోజుల పాటు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ తెలిపారు. గురువారం స్థానిక కళాశాల ఆవరణలో స్క్రీనింగ్ టెస్ట్‌లను ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపాల్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువజన పార్లమెంట్‌లో పాల్గొనే యువకులు ఈనెల 17 నుంచి 19 వరకు జరిగే స్క్రీనింగ్ టెస్ట్‌లకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరుకావాలన్నారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో పాల్గొనే వారు 18సంవత్సరాల నుంచి 25 ఏండ్లలోపు ఉండాలని, ఇచ్చిన అంశంపై మూడు నిమిషాల్లో మాట్లాడాలని సూచించారు. ఆసక్తి గల యువకులు 10వ తరగతి ధ్రువపత్రాలు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో టెస్ట్‌లో పాల్గొనాలని కోరారు. జిల్లాస్థాయిలో యువజన పార్లమెంట్‌లో విజయం సాధించిన విజేతలు వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్ర యువజన పార్లమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించిన యువకులు కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జాతీయ యువజన పార్లమెంట్‌లో పాల్గొంటారని స్పష్టం చేశారు. జాతీయస్థాయిలో విజయం సాధించిన వారికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహుమతులు ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. వివరాలకు తారా ప్రభుత్వ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి జగదీశ్వర్: 9441069020ను సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Fri, 18 January 2019
https://epaper.ntnews.com/c/35876562

# 25న జిల్లా యూత్ పార్లమెంట్ ఎంపికలు

**సంగారెడ్డిఅర్బన్, జనవరి17 :** ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 25న సిద్దిపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో జిల్లా యూత్‌పార్లమెంట్ ఎంపికలు నిర్వహించనున్నట్లు తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ తెలిపారు. గురువారం యూత్ పార్లమెంట్ ఎంపికలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు జిల్లాయువజన పార్లమెంట్ స్క్రీనింగ్ టెస్టు తారా కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇచ్చిన మూడుఅంశాలపై మూడు నిమిషాలు మాట్లాడే విధంగా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా యువజన పార్లమెంట్ విజేతలు వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి యువజనపార్లమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఢిల్లీలో నిర్వహించే జాతీయ యువజన పార్లమెంట్‌కు రాష్ట్రస్థాయి విజేతలు పాల్గొంటారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో ఎంపికైన విజేతలకు ప్రధాని మోదీచే బహుమతి ప్రదానం ఉంటుందని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ 9441069020 నంబర్‌ను సంప్రదించాలని ఆమెకోరారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మంజుశ్రీ, పద్మజ, నెహ్రూ యువకేంద్ర నిర్వాహకుడు శశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 18 Januai
https://epapei

## జాతీయ శిబిరానికి ఎంపిక




బస్సులో బయలు దేరుతున్న విద్యార్థులు

**జహీరాబాద్:** కేంద్ర మానవ వనరులు, యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో కర్ణాటకలోని ఉడిపిలో జరుగు జాతీయ సమైఖ్యతా శిబిరానికి సంగారెడ్డి జిల్లా నుంచి ఇద్దరు డిగ్రీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు సంగారెడ్డిలోని తారా కళాశాలకు చెందిన బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న సిద్ధు, జహీరాబాద్‌లోని ఆచార్య డిగ్రీ కళాశాలకు చెందిన బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న కోట జగన్నాథం ఎంపికయ్యారు. ఉడిపిలో ఈనెల 29 నుంచి 4వ తేదీ వరకు జరుగు ఈ శిబిరానికి 28వ తేదీ సోమవారం బయలు దేరి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన మొత్తం 10 మంది విద్యార్థులు సోమవారం సాయంత్రం హైదరాబాద్ మహాత్మాగాంధీ బస్టాండుకు చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌లోని సిటీ కళాశాల అధ్యాపకుడు (కాంటింజంట్ లీడర్) అనీల్ కుమార్ ఆధ్వర్యంలో వెళ్లినట్లు సంగారెడ్డి తారా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ జగదీశ్ తెలిపారు.



కె.జగన్నాథం

## జాతియ శిబిరానికి తారా విద్యార్థి



సిద్ధు

సంగారెడ్డి చౌరస్తా: కేంద్రప్రభుత్వ మానవ వనరులు, యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 4 వరకు జరిగే జాతీయ సమైక్యతా శిబిరానికి తారా డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల విద్యార్థి ఎంపికయ్యాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్‌లు సోమవారం తెలిపారు. కర్ణాటకలోని ఉడిపిలో జరిగే ఎన్ఎస్ఎస్ శిబిరానికి కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సిద్దు ఎంపికయినట్టు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొనే ఈ శిబిరంలో రాష్ట్రం నుంచి 10 మంది వెళుతున్నారని వివరించారు. ఈ బృందంలో చోటు సంపాదించుకున్న సిద్దును ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నాగరాజు, పద్మజ, అధ్యాపకులు అభినందించారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Tue, 29 January 2019
https://epaper.ntnews.com/c/36197638



సిద్దు

## ఎన్ఎస్ఎస్ జాతీయ శిబిరానికి 'తారా' విద్యార్థి ఎంపిక

**సంగారెడ్డి అర్బన్, జనవరి 28 :** ఎన్ఎస్ఎస్ జాతీయ సమైఖ్యతా శిబిరానికి సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థి సిద్దు ఎంపికయ్యాడని ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి ఒక ప్రకటనలో తెలిపారు. ఈశిబిరంలో దేశంలోని వివిధరాష్ట్రాల నుంచి 10మంది సభ్యులతో కూడిన బృందంలో తారా కళాశాల విద్యార్థి పాల్గొనడం గర్వంగా ఉందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి సిద్దును ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.

ఆంధ్రజ్యోతి Tue, 29 January 20
https://epaper.andl

మంగళవారం 29 జనవరి 2019

## ఎన్ఎస్ఎస్ జాతీయ శిబిరానికి ఎంపిక

**సంగారెడ్డి టౌన్:** ఎన్ఎస్ఎస్ జాతీయ శిబిరానికి తమ కళాశాలకు చెందిన బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థి సిద్ధు ఎంపికయ్యారని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర మానవ వనరుల, యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కర్ణాటకలోని ఉడిపిలో ఎన్ఎస్ఎస్ జాతీయ శిబిరం ఈ నెల 29 నుంచి వచ్చే నెల 4 వరకు నిర్వహించనున్నారని తెలిపారు.

**I. Siddu, B.Sc., III Year selected and participated in National Integration camp held at Udupi, Karnataka from 29-01-2019 to 04-02-2019.**

# జిల్లా యూత్ పార్లమెంట్‌కు 11 మంది ఎంపిక

**నవతెలంగాణ-సంగారెడ్డి**

ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకే ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా యూత్ పార్లమెంట్ ఎంపికలో సంగారెడ్డి జిల్లా తరుపున 37 మంది పాల్గొనగా అందులో 11 మంది ఎంపికైనట్టు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్ర ముఖర్జీ గురవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా నుంచి ఎంపికైన వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన 11 మంది ఈనెల 25న సిద్దిపేటలోని మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించే జిల్లా స్థాయి యూత్ పార్లమెంటులో పాల్గొంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ యూత్ పార్లమెంటులో భాగంగా జిల్లా, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. విధాన రూపకల్పనలో యువతరం భావాలకు ప్రాధాన్యత కల్పించడం దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రకటన తెలిపిన వారిలో ఎన్‌వైకే జిల్లా కో-ఆర్డినేటర్ శశ్వంత్, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డా.జగదీశ్వర్, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

నవతెలంగాణ
Fri, 25 January 2019
epaper.navatelangana.com/c/36090139

ntnews.com ntsangareddy.com

## జిల్లా యూత్ పార్లమెంట్‌కు విద్యార్థులు ఎంపిక

సంగారెడ్డి అర్బన్, నమస్తే తెలంగాణ: జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్‌కు జిల్లా నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు 11 మంది ఎంపికయ్యారని తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జీ తెలిపారు. గురువారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ ఎంపికైనా విద్యార్థుల వివరాలు వెల్లడించారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకే సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజుల పాటు నిర్వహించిన ఎంపిక శిక్షణలో రాణించిన విద్యార్థులు ఈనెల 25న సిద్దిపేటలోని మహిళా డిగ్రీ కళాశాలలో జరిగే జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో 37 మంది విద్యార్థులు పాల్గొనగా, 11 మంది విద్యార్థులు వివిధ అంశాలపై జరిగిన చర్చాగోష్ఠిలో పాల్గొని యూత్ పార్లమెంట్‌లో అర్హత సాధించడం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్‌వైకే జిల్లా కో-ఆర్డినేటర్ యశ్వంత్, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Fri, 25 January 2019
https://epaper.ntnews.com/c/36090338

## జిల్లా యూత్ పార్లమెంట్‌కు 11 మంది ఎంపిక

సంగారెడ్డి అర్బన్, జనవరి 24 : ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకే ఆధ్వర్యంలో మూడురోజుల పాటు నిర్వహించిన యూత్ పార్లమెంట్ ఎంపికలో జిల్లా నుంచి 37 మంది విద్యార్థులు పాల్గొనగా 11మంది ఎంపికయ్యారని తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ డిగ్రీ కళాశాలల నుంచి ఎంపికైన 11 మంది విద్యార్థులు ఈనెల 25న సిద్దిపేటలో మహిళా డిగ్రీ కళాశాలలో జరిగే జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి
Fri, 25 January 201
https://epaper.andh

**11 NSS Volunteers selected for District Youth Parliament from Sangareddy district to be held at Government Degree College(W), Siddipet on 25-02-2019.**

# మాట్లాడే నైపుణ్యం పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే హరీశ్‌రావు
- యువత రాజకీయల పట్ల ఆసక్తి పెంచుకోవాలి : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- సిద్దిపేట వేదికగా జాతీయ పార్లమెంటరీ ఫెస్టివల్

**నవతెలంగాణ- సిద్దిపేట ప్రతినిధి**

గ్రామీణ యువత మాట్లాడే నైపుణ్యం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. జాతీయ యూత్ పార్లమెంటరీ ఫెస్టివల్ సదస్సును మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, నెహ్రు యువ కేంద్ర బృందాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు యువతకు అవకాశమని ఆత్మ విశ్వాసం, మాట్లాడే నైపుణ్యం వస్తాయని తెలిపారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత యువతకు చక్కని అవకాశమన్నారు. సమాజం మీద అవగాహన, ఈ ప్రాంతం మీద ప్రేమ ఉన్నప్పటికీ మనం చెప్పలేని పరిస్థితిలో ఉంటామని, మాట్లాడే నైపుణ్యం పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. ఇతర దేశాలతో పోల్చితే భారతీయులకు కష్టపడే మనస్తత్వం ఎక్కువన్నారు. వాతావరణంలో కాలుష్యం కారణంగా అడవులు అంతరించిపోతున్నాయని వివరించారు. మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ఆలోచించి తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని తెచ్చారని చెప్పారు. దేశంలో రోజురోజుకూ అడవులు అంతరించిపోతున్నాయని, అడవుల విస్తీర్ణం ఉంది. కానీ అడవుల్లో చెట్లు లేవని, దేశంలోని ఏ రాష్ట్రంలో లేనట్లుగా 33 శాతం గ్రీన్ కార్పెట్‌గా మార్చాలని సీఎం కేసీఆర్ సంకల్పించి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అడవులకు పునర్జీవం చేయాలని ఆలోచన చేసింది



కార్యక్రమంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని కొనియాడారు. వాతావరణ సమతుల్యత కోసం ప్రయత్నాలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని గర్వంగా చెప్పాలని వివరించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లోని పూడిక మట్టిని పొలాలకు తరలింపు చేస్తున్నామని, సీఎం కేసీఆర్ క్రీడలు, మైదానాల (గ్రౌండ్స్) అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అంతకు ముందు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా ఓటుతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. సిద్ధిపేట మల్టీ పర్పస్ హైస్కూల్, ఇదే డిగ్రీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. భవిష్యత్ లో యువత, విద్యార్థులు ఏం చేయాలన్న డానికి వారి ఆలోచనలను పంచుకునే చక్కటి అవకాశమన్నారు. యువత రాజకీయాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. లోక్‌సభ, రాజ్యసభల్లో జరిగే పార్లమెంటరీ సమావేశాలను టీవీల ద్వారా చూసి తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని యువతను కోరారు. దేశవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఇలాంటి నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ సెమినార్‌లను నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యాపక బృందాలు వెల్లడించాయి. ఇందులో యువత భాగస్వాములు కావాలని తద్వారా పార్లమెంటరీ విధానాన్ని అర్థం చేసుకోవడంతో పాటు దేశసమస్యలపై అవగాహన కలుగుతుందని చెప్పారు. ముందుగా నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ సెమినార్ సందర్భంగా బీటెక్ చదువుతున్న విద్యార్థినీ శివాని, దేశంలో టెర్రరిజం అంశంపై చక్కటి ప్రసంగం చేయడంతో అక్కడి సభలో ఉన్న వారందరినీ ఆశ్చర్యపర్చింది. అనంతరం నాగ చైతన్య క్లైమేట్ చేంజ్, ఎన్విరాన్మెంట్ అంశం పై మాట్లాడుతూ తెలంగాణాకు హరిత హారం అంశం పై ప్రసంగించడంపై చైతన్యను హరీశ్ రావు అభినందిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకురాలు సువర్ణ, అధ్యాపక బృందం, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

నవతెలంగాణ
Sat, 26 January 2019
epaper.navatelangana.com/c/36132452

# యువత సమాజంపై అవగాహన కలిగి ఉండాలి

**- యూత్ పార్లమెంటరీ సదస్సులో ఎమ్మెల్యే హరీష్‌రావు**

[illegible]



[illegible]

ఆంధ్రజ్యోతి 7/19

# 'సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి'

సంగారెడ్డిఅర్బన్, జనవరి 28 : విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ హన్మంతరావు సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు జిల్లా, రాష్ట్రస్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి సీహెచ్ రాకేశ్ వక్తృత్వంలో, ఎస్..అనూష వ్యాసరచనలో జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరికి సోమవారం కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.



విద్యార్థులు రాకేశ్, అనూషలకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న కలెక్టర్ హన్మంతరావు

# సామాజిక అంశాలపై అవగాహన అవసరం

కలెక్టర్ హనుమంతరావు

**సంగారెడ్డిజోన్:** విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని సంగారెడ్డి కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. ఇటీవల 9వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటుహక్కు, దాని వినియోగంపై అవగాహన కల్పించడానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రాష్ట్ర స్థాయిలో పాల్గొనే అవకాశం లభించింది. దీంతో ఆయా విద్యార్థులకు సోమవారం కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ తమదైన ప్రతిభతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ అన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు కావడమే కాదు, ఓటును సద్వినియోగం చేసుకున్నప్పుడే దానికి విలువ ఉంటుందన్నారు.



కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న అనూష, రాకేశ్

# సామాజిక అంశాల్లో అవగాహన అవసరం

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక అంశాల్లోనూ అవగాహన అవసరమని పాలనాధికారి హనుమంతరావు పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ విద్యార్థిని అనూష, బీఏ విద్యార్థి రాకేష్‌లకు ఆయన ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుపై చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత యువతపై ఉందని పేర్కొన్నారు.

**NSS Volunteers Ch. Rakesh, B.A., III Year & S. Anusha received prizes from Sangareddy District collector M. Hanumantha Rao, IAS, on the occasion of National Voters Day on 25-01-2019**




**NSS Units of Tara College (A) organised Extension Lecture on Demonetisation 15-02-2019**

## 'నగదు రహిత వ్యవహారాలే ఆర్థికాభివృద్ధికి దోహదం'

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 16 : సంగారెడ్డిలోని తారాప్రభుత్వ డిగ్రీకళాశాలలో అర్థశాస్త్రం విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నోట్ల రద్దు, నగదు రహిత వ్యవహారాలు అనే అంశంపై శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన అర్థశాస్త్ర విభాగం బోర్డు ఆఫ్ చైర్మన్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి, కళాశాల బీవోఎస్ చైర్మన్ ఏ.వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న కళాశాల బృందం


ఆంధ్రజ్యోతి Sun, 17 February 2019
https://epaper.andhrajyothy.com/c/36796659


## విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

సంగారెడ్డి చౌరస్తా: విద్యార్థులు ఎప్పుడూ అధైర్యపడవద్దని, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్, కేరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా ఆత్మహత్యల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా ప్రత్యేక రాష్ట్రం కోసం 2011 ఫిబ్రవరి 19న ప్రాణత్యాగం చేసుకున్న కళాశాల విద్యార్థి యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను ఎదుర్కోవాలని, ఆత్మన్యూనతకు గురికావద్దని సూచించారు. భావితరాలకు విద్యార్థులే కీలకమని, ప్రతిఒక్కరూ జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఫిబ్రవరి 19న ఆత్మహత్య చేసుకున్న యాదగిరి వర్ధంతిని ఇకపై ఆ రోజును ఆత్మహత్య నివారణ దినోత్సవంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు విశ్వేశ్వర శర్మ, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ ఆకుల వెంకటేశం, షరీఫ్ తదితరులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.




మాట్లాడుతున్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి


నమస్తే తెలంగాణ సంగారెడ్డి Wed, 20 February 2019
https://epaper.ntnews.com/c/36888833


## ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 19: ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్, కేరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంపై పాజిటివ్ దృక్పథం ఉండాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి యాదగిరి జ్ఞాపకార్థం యువతను చైతన్యపర్చేందుకు అవగాహన సదస్సును నిర్వహించామన్నారు. అనంతరం అధ్యాపకులు శర్మ, జగదీశ్వర్, మంజూశ్రీ, షరీఫ్, వెంకటేశం విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## శ్రీనివాస్‌గౌడ్‌కు మంత్రి


ఆంధ్రజ్యోతి Wed, 20 February 201
https://epaper.andhr


**NSS Units observed Anti Suicide Day on 19-02-2019**

## అల్‌బెండజోల్ మాత్రల పంపిణీ

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 25 : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా సోమవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ అల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు డాక్టర్ కే.జ్యోతి, ఏఎన్ఎం శ్యామల, ఐసీడీఎస్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

ఆంధ్రజ్యోతి Tue, February 2019 https /epaper.andhra

**Provided Albendazole tablets to the college girl students with the help of District Health Department, Sangareddy District on 25-02-2019**

## తారా కళాశాల అధ్యాపకుడికి రాష్ట్ర స్థాయి అవార్డు

నవతెలంగాణ -సంగారెడ్డి

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.జి.జగదీశ్వర్‌కు రాష్ట్ర యువతరం ఎన్ఎస్ఎస్ ఉత్తమ అవార్డు లభించిందని ప్రిన్సిపాల్ డా.చంద్రముఖర్జీ తెలిపారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్‌భారత్, హరితహారం, సామాజిక సమస్యల నిర్మూలనకై గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు గాను ఈ అవార్డు లభించడం గర్వకారణమన్నారు. రాష్ట్రస్థాయిలో అవార్డు లభించడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు. అదేవిధంగా కళశాలలో 40 ఏండ్ల నుండి పనిచేస్తున్న పి.ఎల్లయ్యకు రాష్ట్ర ఉత్తమ ఆఫీస్ సబార్డినేట్ అవార్డు లభించిందని వివరించారు.

నవతెలంగాణ Tue, 26 February 2019 epaper.navatelangana.com/c/37081128

## తారా కళాశాల అధ్యాపకుడికి రాష్ట్రస్థాయి అవార్డు

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 25 : సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జి.జగదీశ్వర్‌కు తెలంగాణ రాష్ట్రయువతరం కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఉత్తమ ప్రోగ్రాంఅధికారిగా రాష్ట్ర స్థాయిఅవార్డు లభించిందని ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ తెలిపారు. ఈ మేరకు శనివారం రాత్రి హైదరాబాద్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారని పేర్కొన్నారు. అదే విధంగా కళాశాలలో 40 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న పి.ఎల్లయ్యకు రాష్ట్ర ఉత్తమ ఆఫీస్ సబార్డినేట్ అవార్డు లభించిందని ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ తెలిపారు.




రాష్ట్రస్థాయి అవార్డును అందుకుంటున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్

6 నమస్తే తెలంగాణ   మంగళవారం 26 ఫిబ్రవరి 2019, సంగారెడ్డి

## యువతరంగంలో..
## తారాకు 4అవార్డులు




రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డును అందుకుంటున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగధీశ్వర్

సంగారెడ్డి చౌరస్తా : యువతరంగంలో భాగంగా స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొత్తం 4రాష్ట్రస్థాయి అవార్డులు అందాయి. ఇటీవల ఖమ్మంలో జరిగిన చెస్ పోటీలలో కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. చెస్ విజేతలతో పాటు పర్సెప్షన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానం అవార్డు అందుకున్న బీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థినీ శ్రీవిద్యలను కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రముఖర్జీ సోమవారం తన చాంబర్‌లో ప్రశాంసా పత్రాలతో అభినదించారు. అదే విధంగా ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా కళాశాలకు చెందిన డా. జగదీశ్వర్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అవార్డు లభించిందని తెలిపారు. తమ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్, హరితహారం, సామాజిక సమస్యల నిర్మూలన కోసం గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకుగాను కళాశాలకు ఈ అవార్డు రావడం గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. కళాశాలలో వలింటీర్ల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో పాల్గొనటమే కాకుండా ఎన్నికల్లో యువత ఓటు వేసేందుకు సహకారాన్ని అందిస్తున్నట్టు ఆమె వివరించారు.



ఉత్తమ అవార్డు గ్రహీత పి. ఎల్లయ్య

అదే విధంగా కళాశాలలో గత 40సంవత్సరాలుగా విశేష సేవలందించనందుకు గాను పి. ఎల్లయ్యకు రాష్ట్ర ఉత్తమ ఆఫీసు సబార్డినేట్ అవార్డు లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. మొత్తం మీద కళాశాలకు 4 అవార్డులు రాష్ట్ర స్థాయిలో రావడం ఆనందంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు.

**Dr. G. Jagadishwar, NSS Programme Officer received State Best NSS Programme Officer Award from Commissioner of Collegiate Education in the State Level Yuvatharangam Programme on 25-02-2019**

# తారా కళాశాలలో తెలంగాణ పంటల పండుగ

**-ఉత్సాహభరింగా పండుగ వాతావరణం**

**-80 పై స్టాల్స్ ఏర్పాటు - అన్ని రకాల వంటకాలు**

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 26, మనం న్యూస్ :** తారా ప్రభుత్వడిగ్రీ కళశాలలో తెలంగాణ పంటల పండుగను ఘనంగా నిర్వహించారు. మంగళవారం తారా ప్రభుత్వ కళశాలలో తెలంగాణ ఫుడ్ అండ్ క్రాఫ్ట్స్ ఫెస్టివల్‌ను విద్యార్థులు తమ కళశాల బృందంతో కలిసి నిర్వహించారు. 80పై స్టాల్సు ఏర్పాటు చేసి తెలంగాణ అభిరుచులు తెలిపే పోలేలు, కుకుంబర్ రోటి, గుత్తి వంకాయ, శీర్‌కుర్మా, సకినాలు, జొన్నరొట్టె, గడ్డినువ్వుల పొడి, రాగి జావా,





వంటి వివిద రకాలయిన వంటకాలతో విలద్యార్తులు భోజన ప్రియులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో 2500 పైగా విద్యార్థులు, పట్టణ ప్రముఖులు, అధికారులు పాల్గొని భోజనాలను రుచి చూశారు. తక్కువ ధరలకు వాటిని విద్యార్తులు అందజేశారు. దానితో పాటు మైక్రోబయాలజీ, ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ పండుగలో విద్యార్థుల అంతరించిపోతున్న అరుదైన వంటకలపై అవగాహన ఏర్పడిందని ఆనందంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ, అద్యాపకులు కృష్ణమూర్తి, తహశీల్దార్, ఎంపిడిఒ, డా. జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, వెంటటేశం, శ్రీదర్, మనోజ్, శ్రావణి, అన్నపూర్ణ, స్వర్ణలత, అభిజిత్, రతన్, కళశాల సిబ్బంది పాల్గొన్నారు.

మనం Wed, 27 February 2019
epaper.manamnews.com/c/37106797

సంగారెడ్డి | బుధవారం | ఫిబ్రవరి | 27 | 2019 సాక్షి

# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



వెజిటబుల్ సలాడ్, మొలకెత్తిన గింజలతో విద్యార్థిని



స్టాల్‌లోని వంటకాల గురించి అడిగి తెలుసుకుంటున్న విద్యార్థులు



కాకినాడ ఖాజాలతో విద్యార్థిని



ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థినుల సెల్ఫీ



స్టాల్‌లోని వంటకాలను రుచి చూస్తున్న విద్యార్థులు

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో మంగళవారం తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల వంటకాలను స్టాల్‌పై ప్రదర్శించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో తెలంగాణ అభిరుచులను తెలిపే పోలెలు, రోటి, గుత్తి వంకాయ, షీర్‌ఖుమ, సకినాలు, జొన్న రొట్టె, గడ్డినువ్వుల పొడి, రాగి జావ, కాకినాడ ఖాజా, వెజ్ బిర్యాని, నాన్ వెజ్ వంటకాలు, పులిహోర తదితర 37 రకాల వంట పదార్థాలను తయారు చేసి తక్కువ ధరలకు విక్రయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్ర ముఖర్జీ మాట్లాడుతూ అంతరించిపోతున్న అరుదైన వంటకాలను గుర్తు చేసేందుకు ఈ వేదిక ఉపయోగపడిందన్నారు. దీంతో పాటు ఈ కార్యక్రమంలో మాక్ పోలింగ్, వీవీప్యాట్‌లపై కూడా అవగాహన కల్పించారు. ఈ వంటకాలను వీక్షించేందుకు విద్యార్థులతో పాటు పట్టణ ప్రముఖులు, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితర అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, అధ్యాపకులు, ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

## యూత్ ఫెస్టివల్ అదరహో

నవతెలంగాణ –ఓయూ

ఓయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళ వారం యూత్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ రిజిస్ట్రార్ గోపాల్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ రామకృష్ణ లు మాట్లాడుతూ చదువు, క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. మొదటి స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు అర్హులు అని ఓయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాములు తెలిపారు. 19 రకాలైన సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి ఓఎస్డీ తుమ్మ కృష్ణారావు బహుమతులు ప్రదా నం చేశారు. 30 ఎన్ఎస్ఎస్ పీవోస్ ,236 మంది ఓయూ పరిధిలోని పలు కళాశాలకు చెందిన వాలంటీర్స్ పాల్గొన్నారు. కో ఆర్డినేటర్ డాక్టర్ రాములు , రాజేశ్వరి, రాజ్యలక్ష్మి లు పాల్గొన్నారు .

నవతెలంగాణ Wed, 06 March 2019
epaper.navatelangana.

**NSS Volunteers participated in the University Level Youth Festival held at AMS, Osmania University, Hyderabad on 05-03-2019**

## యూత్ ఫెస్టివల్‌కు 'తారా' విద్యార్థిని ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ, అధ్యాపకులు

**సంగారెడ్డి అర్బన్, మార్చి6 :** ఉస్మానియా యూనివర్సిటీలోని ఆంధ్ర మహిళాసభలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్‌కు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంసీసీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీవిద్య మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందని ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జి తెలిపారు. అలాగే సంప్రదాయక డప్పును వాయించడంలో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్.ప్రవీణ్ ద్వితీయ స్థానంలో నిలిచిందని ఆమె పేర్కొన్నారు. 7, 8 తేదీల్లో వరంగల్‌లో కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయంఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి యూత్ ఫెస్టివల్‌లో శ్రీవిద్య పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా కళాశాలకు చెందిన అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ జగదీశ్వర్ కాంటిజెంట్ లీడర్‌గా ఎంపిక కావడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 07 March 2019
https://epaper.andhrajyothy.com/c/37354435

## యువజనోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ చంద్రముఖర్జి

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన యూత్ ఫెస్టివల్‌లో జరిగిన చర్చాగోష్ఠి పోటీల్లో సంగారెడ్డి తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని శ్రీవిద్య ప్రథమ స్థానంలో నిలిచారు. పురస్కారంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. 7, 8 తేదీల్లో వరంగల్‌లోని కాకతీయ కళాశాలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించడం విశేషం. కళాశాలకు చెందిన బీకాం ప్రథమ సంవత్సరం విద్యార్థి ప్రవీణ్ సంప్రదాయ డప్పు వాయిద్యంలో యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. కళాశాలకు చెందిన అధ్యాపకులు జగదీశ్వర్ రాష్ట్ర స్థాయి యూత్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు వెళ్లనున్న ఓయూ పరిధిలోని 20 మంది వలంటీర్ల బృందానికి నాయకుడిగా వ్యవహరించనున్నారు. ప్రతిభచాటిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖర్జి అభినందించారు.

## రాష్ట్ర స్థాయి యూత్ ఫెస్టివల్‌కు తారా విద్యార్థి




శ్రీవిద్యను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సంగారెడ్డి చౌరస్తా: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఆంధ్ర మహిళా సభలో నిర్వహించిన యూత్ ఫెస్టివల్‌లో తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని శ్రీవిద్య మొదటి స్థానంలో నిలిచింది. ఈ మేరకు బుధవారం తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ ఆ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిగ్రీలో ఎంసీసీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని యూనివర్శిటీ స్థాయి పోటీలలో విజేతగా నిలువడం సంతోషకరమన్నారు. ఈ నెల 7, 8వ తేదీలలో వరంగల్‌లోని కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కళాశాలలో జరిగే ఎన్ఎస్ఎస్ రాష్ట్ర స్థాయి యూత్ ఫెస్టివల్‌లో శ్రీవిద్య పాల్గొననున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా సాంప్రదాయక వాయిద్యాలలో డప్పును వాయించడంలో జరిగిన పోటీలలో కళాశాలలోని బీకాం మొదటి సంవత్సరం విద్యార్థి ప్రవీణ్ ద్వితీయ బహుమతిని సాధించాడని తెలిపారు. అంతేకాకుండా కళాశాల అధ్యాపకుడు డాక్టర్ జగదీశ్వర్ ఉస్మానియా యూనివర్శిటీ నుంచి వెళ్లనున్న 20 మంది వలంటీర్ల బృందానికి కాంటింజెంట్ లీడర్‌గా వ్యవహరించడం కళాశాలకు గర్వకారణమని వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు పద్మజ, నాగరాజు, ఇతర అధ్యాపకులున్నారు.

నమస్తే తెలంగాణ సంగారెడ్డి Thu, 07 March 2019
https://epaper.ntnews.com/c/37353109

**K. Srividya, B.Sc., I year selected to participate in the State Level Youth Festival held at Kakatiya Medical College, Warangal from 07-03-2019 to 08-03-2019.**



10 నమస్తే తెలంగాణ

# నారీ శక్తి చాటాలి..

ఉత్సాహంగా.. ఉల్లాసంగా

## మహిళలపై చిన్నచూపు తగదు..



## ముగిసిన రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు

### వివిధ యూనివర్సిటీల నుంచి పోటీ పడిన విద్యార్థులు

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

**హన్మకొండ అర్బన్, మార్చి 8 :** కాళోజీ హెల్త్ యూనివర్సిటీ జాతీయ సేవా పథకంఆధ్వర్యంలో కేఎంసీ ఎన్నారై భవన్‌లో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి యుజవనోత్సవాలు శుక్రవారం ముగిసాయి. కార్యక్రమానికి కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో కొత్త ఉత్సాహం పెంపొందుతుందన్నారు. విద్యార్థులలో దాగిన సృజన వెలుగులోకి వస్తుందన్నారు. ఈ యువజనోత్సవాలకు 21 యూనివర్సిటీలనుంచి విద్యార్థులు హాజరుకావడం అభినందనీయమన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. వివిధ విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులందజేశారు. యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ రాంకుమార్‌రెడ్డి, కేఎంసీ కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 09 March 2019
https://epaper.andhrajyothy.com/c/37473043



## ముగిసిన యువజనోత్సవాలు

**ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే:** కాళోజీ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు శుక్రవారం ముగిశాయి. రెండు రోజుల పాటు కాకతీయ వైద్య కళాశాలలో ఈ వేడుకల్ని నిర్వహించారు. వివిధ వర్సిటీల నుంచి విద్యార్థులు హాజరై తమ ప్రతిభను కనబరిచారు. జాతీయ భావాన్ని పెంపొందించే నృత్యాల్ని చేసి ఆకట్టుకున్నారు. సంస్కృతి, సంప్రదాయాల్ని గుర్తుచేసే విధంగా కార్యక్రమాల్ని నిర్వహించారు. పాటల పోటీలో శైలజ, వక్తృత్వంలో సుర్జీత్, బృంద నృత్యంలో జేఎన్‌టీయూహెచ్ విద్యార్థులు, పద్యరచనలో గాయత్రి, రంగోలి జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రథమ బహుమతిని గెల్చుకున్నారు. వివిధ విభాగాల్లోని విజేతలకు కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య బహుమతుల్ని అందించారు.

విద్యార్థుల నృత్యాలు


www.twills.in
ADD MORE STYLE TO YOUR WARDROBE WITH THE LATEST COLLECTION OF
Checkered Shirts
FROM TWILLS.
OVER 100 NEW PATTERNS IN A VARIETY OF FRESH COLOURS.
Available in 115 Exclusive Stores & 3000+ Multi-Brand Outlets across India
TWILLS EXCLUSIVE STORES
TWILLS invites Franchisee for Exclusive Store at Prime location in Gajwel


**Dr. G. Jagadishwar, NSS Programme Officer participated in the State Level Youth Festival held at Kakatiya Medical College, Warangal from 07-03-2019 to 08-03-2019 as Contingent Leader to lead 19 NSS Volunteers Osmania University Team.**

నమస్తే తెలంగాణ   సోమవారం11 మార్చి 2019, సంగారెడ్డి

# పల్స్ పోలియో విజయవంతం

**నవతెలంగాణ-సంగారెడ్డిటౌన్**

జిల్లా కేంద్రంలోని వీరభద్రనగర్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్, పాఠశాలలో విద్యార్థులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ఆశాలు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్ 1,2,3ల ఆధ్వర్యంలో వాలంటీర్లు ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ, డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, మెహత్, అరుణ్‌కుమార్, గోపాల్, రాజు, మల్లేశం, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ Mon, 11 March 2019 epaper.navatelangana.cc

సంగారెడ్డి చౌరస్తా: సమాజంలో పోలియో లేకుండా పూర్తిగా నిర్మూలించి, పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దామని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ అన్నారు. ఆదివారం తారా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌లు 1,2,3 విభాగాల ఆధ్వర్యంలో పల్స్ పోలియో నిర్వహించారు. పట్టణ వైద్య బృందం సహకారంతో ఆయా ప్రాంతాలలో కళాశాల విద్యార్థులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వం చుక్కల మందు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఐదేండ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, వైద్య సిబ్బంది మెహరుత, అరుణ్‌కుమార్, గోపాల్, రాజు, మల్లేశం, అంబదాసు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

**NSS Volunteers participated in the State Level Pulse Polio Immunisation Programme 10-03-2019 to 12-03-2019.**




**Organised District Level awareness programme o "Blood Donation & HIV-AIDS" with the help of Telangana Aids Control Society on 15-03-2019**

# ఏడాదికి రెండుసార్లు రక్తదానం చేయాలి

**ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ**

సంగారెడ్డి చౌరస్తా: సంవత్సరానికి రెండు సార్లు రక్తదానం చేయవచ్చని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల, జిల్లా ఐడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ పేర్కొన్నారు. జిల్లా ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణ యూనిట్ సహకారంతో శుక్రవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో కేరీర్ గైడెన్స్ సెల్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు 1,2,3ల ఆధ్వర్యంలో రక్తదానం, టీబీ, ఎయిడ్స్, హెచ్‌ఐవీ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ విద్యార్థులకు రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. రక్తదానం- మహాదానమని, ఏడాదికి కనీసం రెండు సార్లు రక్తదానం చేసి పది మంది ప్రాణాలను కాపాడే శక్తి మనకు ఉన్నదన్నారు. రక్తదానం చేయడంతో పాటు హెచ్‌ఐవీ, టీబీ వంటి వ్యాధుల నిర్మూలనలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎయిడ్స్ నివారణ ప్రోగ్రాం అధికారి డానియల్ మాట్లాడుతూ ఎయిడ్స్ రోగులు అధికంగా ఉన్న దేశాలలో మన దేశం ఒకటని పేర్కొన్నారు. ఎయిడ్స్ మహమ్మారిని దేశం నుంచి తరిమేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని, కలుషిత రక్తాన్ని ఎక్కించడం ద్వారా ఎయిడ్స్ వ్యాపిస్తుందని వివరించారు. కలుషిత సిరంజీలు వాడకం, అనైతిక సెక్స్ కార్యకలాపాల ద్వారా ఎయిడ్స్ వ్యాపిస్తుందన్నారు. ఈ విషయంలో యువత జాగ్రత్తగా ఉండడంతో పాటు ప్రజలకు ఈ వ్యాధిపై అవగాహన కల్పించాలని కోరారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధికారులు

**టీబీతో పెరుగుతున్న మరణాలు...**

డీపీపీయూసీ ప్రతినిధులు నాగరాజు, అరుణ మాట్లాడుతూ టీబీ అంటువ్యాధి అని, దేశంలో టీబీ వ్యాధి వల్ల ఎక్కువ మంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి సోకిన వారు 6 నెలల పాటు మందులను విధిగా వాడాలని సూచించారు. వ్యాధిపై అవగాహన కల్పించే బాధ్యత యువతపై ఉన్నదని వారు పేర్కొన్నారు. అనంతరం రక్తదానం పాత్ర-ఎయిడ్స్, టీబీ వ్యాధుల నియంత్రణలో యువతరం పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ వెంకటేశం, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, పద్మజ, అధ్యాపకులు విశ్వేశర శర్మ, జలీల్, షరీఫ్, సంధ్య, వినోద, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

సంగారెడ్డి Sat, 16 March 2019 https://epaper.ntnews.com/c/37640555

**Organised Old Medak District Level awareness programme on "HIV-AIDS & RED RIBBON CLUB" with the help of State NSS Cell and Telangana Aids Control Society on 28-03-2019**

# తారా కళాశాలలో జిల్లా స్థాయి సెమినార్



బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రముఖి



సమావేశంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ నాయకులు, తదితరులు

సంగారెడ్డి, మార్చి 28, (ప్రభ న్యూస్) : తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 సహకారంతో ఒక రోజు జిల్లా స్థాయి ఉమ్మడి మెదక్ జిల్లాలో సెమినార్‌ను నిర్వహించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలకంటే గొప్పవారని రక్తదానం చేయటం లభిస్తుందని తెలిపారు. అదే విధంగా ఎయిడ్స్ వ్యాది ప్రాణాంతక మైందన్నారు. ఎయిడ్స్ మహామ్మోదిని దేశం నుంచి తరిమి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సోసైటి అధికారి డేనియల్ హాజరై మాట్లాడారు. రక్తదాన శిభిరాలు నిర్వహాణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువత ప్రధాన భూమికను పోషించాలని తెలిపారు. అదే విధంగా ఎయిడ్స్ వ్యాధికి మందులేదని, నివారణనే మార్గమని తెలిపారు. ఎయిడ్స్ అంటువ్యాది కాదని, ఎయిడ్స్ రోగులను సమాజంలో భాగంగా భావించాలని తెలిపారు. కలుషిత రక్తాన్ని ఎక్కించుకోవడం, కలుషిత సీరంజీల వాడకం, తల్లినుండి బిడ్డకు అసాంగిక లైంగిక కార్యకలాపాల వల్ల ఎయిడ్స్ వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ప్రధానం 18 నుంచి 35 సంవత్సరాల యువత ఈ వ్యాది బారిన పడటం భారతదేశం ఒకటని ఈ వ్యాధపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన భాద్యత యువతరానిదేనని తెలిపారు. అనంతరం వక్తృత్వం, వ్యాసరచన పోటిలలో విజేతలకు మెమోంటోలతో పాటు సర్టిఫీకేట్ను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖి, జిల్లా ఎయిడ్స్ కంటోల్ సొసైటి అధికారి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీ శ్వర్, నాగ రాజు, అద్యాపకులు జ్యోస్నా, మహేశ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఆంధ్రప్రభ Fri, 29 March 2019
https://epaper.prabhanews.com/c/38036488

# ప్రాణాలు కాపాడే రక్తదానం

**కొండాపూర్(సంగారెడ్డి):** రక్తదానం అన్ని దానాల్లో కన్నా గొప్పదని, రక్త దానం చేయడం వలన అంతిమ దశల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడుకోవచ్చునని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ తెలిపారు.గురువారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల సహకారంతో రక్తదాన ప్రాధాన్యతతో పాటు ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రముఖర్జీ మాట్లాడుతూ ఎయిడ్స్ ప్రాణాంతకమైనదని,ఆ మహమ్మారిని దేశం నుంచి తరిమివేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారి డేనియల్ మాట్లాడుతూ రక్తదాన శిబిరాల నిర్వహణల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువత ప్రధాన భూమికను పోషించాలన్నారు.ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు.ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, రోగులను సమాజంలో ఒకరిగా భావించాలని తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల యువత ఈ వ్యాధి బారిన పడటం చాలా బాధగా ఉందన్నారు.

సాక్షి Fri, 29 March 2019
https://epaper.sakshi.com/c/38017555

# రక్తదానం అన్నిదానాల కన్న గొప్పది



**సంగారెడ్డి బ్యూరో, మార్చి 28, మనం న్యూస్ :** రక్తదానం అన్నిదానాల కన్న గొప్పదని అంతిమ దశలో ఉన్న వారి ప్రాణాలు కాపాడే గొప్ప అవకాశం లభిస్తుందని, అలాగే దేశం నుండి ఎయిడ్స్ మహమ్మారిని దేశం నుండి తరిమికొట్టాలని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ అన్నారు. గురువారం తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో రక్తదాన ప్రాధాన్యత - ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన అనే అంశంపై ఒకరోజు జిల్లా స్థాయి సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. మన దేశంనుండి ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారి డేనియల్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం నిర్వహణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువత ప్రధాన భూమికను పోషించాలని తెలిపారు. అదే విధంగా ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణనే మార్గమన్నారు. కలుషిత రక్తాన్ని ఎక్కించడం, కలుషిత సరంజీల వాడకం, తల్లినుండి బిడ్డకు, అసాంగిక లైంగిక కార్యకలాపాల వల్ల ఎయిడ్స్ వ్యాప్తి చెందుతుందన్నారు. ప్రధానంగా 18 నుండి 35 సంవత్సరాల యువత ఈ వ్యాధి బారిన పడడం చాలా బాధాకర మన్నారు. యువత ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం వకృత్వం, వ్యాస రచన పోటీలలో విజేతాలను మెమెంటోలతో పాటు సర్టిఫికెట్లను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా. జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు జ్యోత్స్న, మహేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఐవీ నిర్మూలనపై సెమినార్

సంగారెడ్డి అర్బన్, మార్చి 28: రక్తదాన ప్రాధాన్యం, ఏయిడ్స్ నిర్మూలన అంశంపై సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి సెమినార్‌ను గురువారం నిర్వహించారు. హెచ్ఐవీ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతపైనే ఉన్నదని డీపీఎం డానియల్ అన్నారు. హెచ్ఐవీ సోకిన వారిని హేళనగా చూడకుండా సమాజంలో ఒకరిగానే పరిగణించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొని మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి Fri, 29 Mar https://epa

# అన్నిదానాల్లోకెల్లా అవయవదానం గొప్పది



ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్

- తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ
- విద్యార్థులతో జిల్లా స్థాయి సెమినార్

నవతెలంగాణ-సంగారెడ్డి

అన్నిదానాల్లోకెల్ల అవయవదానం గొప్పదని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రముఖర్జీ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆ కళాశాలలో గురువారం రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ రాష్ట్ర కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో 'రక్తదాన ప్రాధాన్యత-ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన' అనే అంశంపై ఒక రోజు జిల్లా స్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయంలో ఉన్న వారిని బతికించొచ్చన్నారు. ఎయిడ్స్ ప్రాణాంతరమైందని, దానిని నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారి డేనియల్ హాజరై మాట్లాడారు. రక్తదాన శిబిరాల నిర్వహణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువత ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందులేదని నివారించడమే మార్గమని తెలిపారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదన్నారు. కలుషిత రక్తం, కలుషిత సిరంజిలు వాడటం, తల్లి నుంచి బిడ్డకు, సురక్షితం కాని లైంగిక కార్యకలాపాల వల్ల వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. 18 నుంచి 35 ఏండ్ల వయసున్న వారు ఎక్కువగా ఇందుకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతదేనన్నారు. అనంతరం వక్తృత్వం, వ్యాసరచన పోటీ లలో విజేతలకు మెమొంటోలతో పాటు సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు జ్యోత్స్న, మహేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ Fri, 29 March 2019
epaper.navatelangana.com/c/38015761

6 నమస్తే తెలంగాణ శుక్రవారం 29 మార్చి 2019, సంగారెడ్డి

# సమాజం నుంచి ఎయిడ్స్‌ను తరిమేద్దాం

- రక్తదానంలో యువత ప్రధాన భూమిక పోషించాలి
- జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారి డేనియల్

సంగారెడ్డి చౌరస్తా: సమాజం నుంచి ఎయిడ్స్‌ను తరిమేద్దామని జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారి డేనియల్ పిలుపునిచ్చారు. జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రక్తదాన ప్రాధాన్యత, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన అనే అంశంపై మండల పరిధిలోని కులబ్‌గూర్ గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఒక రోజు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డేనియల్ మాట్లాడుతూ రక్తదాన శిబిరాల నిర్వహణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, యువత ప్రధాన భూమికను పోషించాలని కోరారు. ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని, నివారణ ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, ఎయిడ్స్ రోగులను సమాజంలో భాగంగా భావించాలని పేర్కొన్నారు. కలుషిత రక్తాన్ని ఎక్కించడం ద్వారా, కలుషిత సిరంజీల వాడకం, తల్లి నుంచి బిడ్డకు, అసాంఘిక లైంగిక కార్యకలాపాల ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి చెందుతుందని వివరించారు. ప్రధానంగా 18-35 సంవత్సరాల యువత ఈ వ్యాధి బారిన పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో దీనిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతరంపైనే ఉన్నదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధి మహాప్రమాదకరమని హెచ్చరించారు. ఈ వ్యాధిని సమాజం నుంచి తరిమేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం వక్తృత్వం, వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వలంటీర్లకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ జోత్స్న, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారి డేనియల్




బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ

**Organised Old Medak District Level awareness programme on "HIV-AIDS & RED RIBBON CLUB" with the help of State NSS Cell and Telangana Aids Control Society on 28-03-2019**